విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 03, జూన్ -2025 4 పేజీలు

వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేయాలి

ఊసేలేని సూపర్ సిక్స్ హామీలు..మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి

విశాలాంధ్ర-కావలి : కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వారిని మోసం చేయడాన్ని నిరసిస్తూ ఈ నెల 4వ తేదీ కావలిలో నిర్వహిస్తున్న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ కోరారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి నివాసం లో వెన్ను పోటు దినం పోర్టర్లను వైఎస్సార్ సీపీ నాయకులతో కలసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చి పిలుపు మేరకు ఎన్నికల హామీలను అమలు చేయని కూటమి ప్రభుత్వాన్ని నిల దీసేందుకు ఈనెల 4 తేదీన

2

అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుకే సాధ్యం - వేమిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పేదల గడప దాకా చేర్చే బాధ్యత తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలదే నన్నారు వేమిరెడ్డి దంపతులు. బెల్లం వెంకయ్య నాయుడు ఆధ్వ ర్యంలో 1500 కు పైగా వైసిపి నాయకులు వేమిరెడ్డి దంపతుల సమక్షంలోతెలుగుదేశం పార్టీలో చేరారు. వైసిపి నాయకులు బెల్లం వెంకయ్య నాయుడు,గరిక మస్తానయ్య, పెమ్మారెడ్డిపాళెం ఎంపీటీసీ ఉరుటూరు శేషమ్మ, కమ్మపాళెం సర్పంచ్ చౌటూరు లక్ష్మయ్య, రెడ్డి పాళెంకు చెందిన వైసిపి నాయకులు నీలకంఠం శ్రీధర్ రెడ్డి, కమ్మపాళెంఎంపీటీసీ పీరం అరుణకుమారి, రామన్నపాలెం సర్పం చ్ కాకి శ్రీనివాసులు తదితర నాయకులకు వేమిరెడ్డి దంపతులు తెలుగుదేశం కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దైవ నిర్ణయం మేరకే తాను తెలుగుదేశం పార్టీలో చేరానన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆయన అభివృద్ధికి మారు పేరుగా అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ రాష్టాన్ని అభివృద్ధి చేయగల సమర్థత చంద్రబాబు నాయుడుకే వుందన్నారు. చంద్రబాబు నాయుడు సంక్షేమ పాలనకు ఆకర్షితులై రాష్ట వ్యాప్తంగా ప్రజలు టిడిపి వైపు చూస్తున్నారన్నారు. పాత కొత్త నాయకుల మధ్య సమస్యలేమైనా ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులను కోరుతున్నాను అన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు సంక్షేమ విధానాలకు ఆకర్షితులై వైసిపి వీడి తెలుగు దేశం పార్టీలోకి చేరిన నాయకులకు ధన్యవాదాలు తెలియచేసారు. ప్రజలు ప్రభుత్వానికి మధ్య నాయకులు వారధిగా వుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తన పట్ల నమ్మకం వుంచి తన వెంట రాజకీయ ప్రయాణం చేస్తున్న నాయ కులకు అండగా వుంటానన్నారు. గతంలో కోవూరులో కేవలం నలుగురు మాత్రమే అధికారం చెలాయించారని తన హయాంలో ప్రతి గ్రామ నాయకుడు నేరుగా అధికారుల వద్దకు వెళ్లి పనులు చేయించుకునే స్వేక్ష ఉందన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజలతో మమేకమై పని చేసే నాయకులకు తాను అండగా వుంటానన్నారు. తన ఎన్నికల నినాదమైన అవినీతి రహిత కోవూరు నినాదంలో నాయకులు భాగస్వాములు కావాలని కోరారు. సహజ వనరులు, ఇఫ్కో, మిధాని లాంటి పారిశ్రామిక సంస్థలున్న కొడవలూరు మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. బెల్లం వెంకయ్య మాట్లాడుతూ తాను ఎన్నికలలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సహకరించక తప్పు చేశాను. ఈరోజు నుండి ప్రజలకు నిస్వార్ధ సేవ చేస్తున్న వేమిరెడ్డి అడుగుజాడల్లో నడుస్తానన్నారు. చంద్రబాబు నాయుడు అభివృద్ధి విధానాలు, వేమిరెడ్డి దంపతుల నిస్వార్ధ సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై టిడిపిలో చేరుతున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు మండల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, బుచ్చిరెడ్డి పాళెం టిడిపి అర్బన్,రూరల్ టిడిపి అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, బెజవాడ జగదీష్, విడవలూరు టిడిపి మండల అధ్యక్షులు శ్రీహరి రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, జొన్నవాడ ఆలయ మాజీ ఛైర్మెన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు,మోర్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

సూపర్6 హామీల అమలుపై కలెక్టరేట్ ఎదుట సీపీఐ ధర్నా

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ఇళ్ల స్థలాలు సూపర్6హామీల అమలు పై సిపిఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం నెల్లూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఐ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాకముందు నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు పేదలకు భూమి కేటాయించి ఇల్లు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఎన్నికల ముందు హామీ ఇచ్చారు అయితేఅధికారం చేపట్టి దాదాపు సంవత్సరంపూర్తి అయినప్పటికీ ఎక్కడ కూడా ఇళ్ల స్థలాలు ఇచ్చిన దాఖలాలు లేవు టిట్కో గృహాలలో మౌలిక సదుపాయాలు లేవు ప్రజలు ఇళ్లల్లో చేరాలంటే భయపడుతున్నారు మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలి అదేవిధంగా సూపర్ సిక్స్ అమలు చేయాలి లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టవలసి వస్తుందని ఆందోళనలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని దామ అంకయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కలెక్టర్ కార్యాలయం జరిగిన ధర్నా కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షానవాజ్, సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి వి.రామరాజు,ఏఐటీ యూసిజిల్లా అధ్యక్షులుజిలాని ఖాన్, కె ఆంజనేయులు, ముక్తియార్, బీసీ శేఖర్, లీలా మోహన్, అజీజ్, సుబ్బరాయుడు, సుభాషిణి, శివమ్, చక్రవర్తి, రవణమ్మ, కాంతమ్మ, మొహమ్మద్, రియాజ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ప్రజా పంపిణీ వ్యవస్థ

విశాలాంధ్ర-ముత్తుకూరు : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా నిర్వహించాలన్న ఉద్దేశంతోనే రేషన్ షాపులను పునః ప్రారంభించిందని జనసేన సర్వేపల్లి సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. సోమవారం సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 29,761 రేషన్ షాపుల ద్వారా 1.46 కోట్ల కుటుంబాలకు సరుకుల పంపిణీ చేయనున్నామని తెలిపారు.రాష్ట్రంలో ఎక్కడ నుంచైనా రేషన్ తీసుకునే వెసులుబాటు చేయడం జరిగిందని తెలిపారు.65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగుల ఇళ్ల వద్దకే రేషన్ అందించడం జరుగుతుంది తెలిపారు.

రేషన్ దుకాణాల ద్వారా పంపిణీతో ప్రభుత్వానికి రూ. 385 కోట్లు ఆదా

అవుతుందని తెలిపారు.ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకే ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరకుల పంపిణీ చేపడుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇప్పటికే తెలియజేశారు అన్నారు. రాష్ట్రంలో 1.46 కోట్ల కుటుంబాలకు 29,761 రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీకి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు.లబ్ధిదారులు రైస్ కార్డు నమోదైన డీలర్ దగ్గరే కాకుండాతమ నివాస ప్రాంతాలకు దగ్గరలో ఉన్న

2

విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం : ఎస్పి కృష్ణకాంత్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి,పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన యస్పి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా యస్పి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 104 ఫిర్యాదులు వచ్చాయివేదాయపాలెం పరిధికి చెందినటువంటి మహిళ యొక్క కుమారునికి, పోలీస్ కాలనీకి చెందిన పి.శివయ్య అనే వ్యక్తి ప్రభుత్వ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి 15 లక్షలు నగదు తీసుకొని రెండు ప్రాంతాలలో ఉద్యోగం వచ్చిందని నకిలీ అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీలు ఇచ్చి మోసం చేశాడని, నగదు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నాడని విచారించి న్యాయం చేయాలని కోరారు.దర్గామిట్ట పరిధికి చెందిన వ్యక్తి జొన్నవాడలోని ఓ దేవస్థానంలో పూజారిగా ఉన్నట్లు, ప్రకాశం జిల్లా కనిగిరికి చెందినటువంటి మహిళ పూజ కోసం తన నంబర్ అడిగినట్లు, తరచూ ఫోన్లు చేస్తూ తను చెప్పినట్లు వినాలని లేదంటే తన పరువు తీస్తానని చెప్పి, సోషల్ మీడియా ద్వారా వారి కుటుంబ సభ్యులకు బంధువులకు పరువు తీసే విధంగా అసత్య మెసేజ్లు పెట్టి వేధిస్తున్నట్లు, తను చెప్పినట్లు వినకపోతే చంపుతానని బెదిరిస్తున్నట్లు, విచారించి న్యాయం చేయాలనిఅతనుకోరారు.నవాబ్ పేట పరిధికి చెందినటువంటి మహిళను నెల్లూరుకు చెందిన .జానీ తన ఇంటి మీద 50 నుండి 60 లక్షలు వరకు లోన్ ఇప్పిస్తానని నమ్మించి తన వద్ద మూడు లక్షలు నగదు తీసుకున్నాడని, రెండు నెలల్లో లోన్ ఇప్పిస్తానని ఇప్పటికే ఆరు నెలలైనా ఎటువంటి లోను ఇప్పించలేదని, అడిగితే బెదిరిస్తున్నాడని విచారించి న్యాయం చేయాలని కోరారు.వి వి పాలెం పరిధికి చెందినటువంటి మహిళ తన కుటుంబ

సభ్యులతో కలిసి ఒక చిన్న హోటల్ నడుపుతున్నట్లు అదే ప్రాంతానికి చెందినటువంటి మనోజ్ అతని అనుచరులు 6 మంది కలిసి అల్లరి చేస్తూ గొడవలు చేయగా కేసు నమోదు చేసినట్లు, అయినాకూడా మళ్ళీ వచ్చి బెదిరించి వేధిస్తున్నట్లు విచారించి న్యాయం చేయాలని కోరారు.బాలాజీ నగర్ పరిధికి చెందినటువంటి ఓ వ్యక్తి కుమారుడు లండన్‌లో చదువుతున్నట్లు, తన కుమారునికి 1,02,000 నగదు పంపించాలని చిల్డ్రన్ పార్క్ వద్ద ఉన్న ఓ కంపెనీకి చెందిన అవినాష్ రెడ్డి అనే వ్యక్తిని సంప్రదించగా అతను పంపుతానని నగదు తీసుకొని తన అవసరాలకు ఉపయోగించుకుని తన కుమారుడికి నగదు పంపించలేదని, అడిగితే నగదు తిరిగి ఇవ్వకుండా బెదిరిస్తున్నాడని విచారించి న్యాయం చేయాలని కోరారు.కోవూరు పరిధికి చెందిన యువతిని అదే ప్రాంతానికి చెందిన రషీద్ అనే వ్యక్తి ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి మాయ మాటలు చెప్పి ప్రస్తుతం అడిగితే ఫోన్లో ఉన్న వీడియోలు చూపించి బెదిరిస్తూ ఇబ్బం దులకు గురి చేస్తున్నాడని అదేవిధంగా సంగం పరిధికి చెందిన యువతని అదే ప్రాంతానికి చెం దిన అనిల్ అనే వ్యక్తి వెంటపడి వేధిస్తూ ఇంటికి వచ్చి బెదిరిస్తున్నాడని పలుమార్లు

2

విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం : ఎస్పి కృష్ణకాంత్

(మొదటి పేజీ తరువాయి)

కౌన్సిలింగ్ నిర్వహించిన తన ప్రవర్తన మారలేదని, చెడు ఉద్దేశంతోఅసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని తన వల్ల ప్రాణహాని ఉందని రక్షించాలని కోరారు.బాలాజీ నగర్ పరిధికి చెందినటువంటి మహిళ తన భర్త తరచూ తగాదాలతో వేధిస్తున్నాడని అంతేకాకుండా అత్త మామలు కూడా ఇబ్బందులు గురి చేస్తున్నారని అదేవిధంగా వింజమూరు పరిధికి చెందినటువంటి మహిళను తన భర్త అదనపు కట్నం కోసం బంగారం డబ్బు తీసుకురావాలని వేధిస్తున్నాడని కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబాన్ని చక్కదిద్దాలని కోరారు.అల్లూరు పరిధికి చెందినటువంటి వృద్ధురాలుని తన చిన్న కుమారుడు చెడు వ్యసనాలకు బానిసై కొట్టి వేధిస్తున్నాడని ఆస్తి కోసం ఇబ్బందులు గురి చేస్తున్నాడని అతనునుండి ప్రాణహాని ఉందని విచారించి న్యాయం చేయాలని కోరారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా ఎస్పీ కృష్ణ కాంత్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సౌజన్య,కావలి డీస్పీపి.శ్రీధర్, ఎస్బి1 సీఐవెంకటేశ్వరరావు, ఎస్బి2 సీఐ శ్రీనివాసరెడ్డి, వెల్ఫేర్ఆర్ రై రాజారావు,కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

నిరసన ర్యాలీ నిర్వహి స్తున్నట్లు తెలిపారు.2019 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 90శాతానికిపైగా అములు చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని విమర్శించారు.కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించకుండా రెడ్ బుక్ రాజ్యాంగంతో ప్రతి పక్ష పార్టీ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ ప్రజలను కేసులు పెట్టు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కేసులకు ఎవరు భయపడరని అన్నారు.పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పారదర్శకంగా ప్రజా పంపిణీ వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)

ఏ రేషన్ షాపు నుంచైనా సరుకులు తీసుకునే వెసులుబాటు ఉందన్నారు. ఇంటింటికీ రేషన్ పేరిట గత ప్రభుత్వం దాదాపు 17 వందల కోట్ల ప్రజా ధనం దుర్వినియోగం చేస్తే,రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీతో దాదాపు రూ.385 కోట్ల ప్రజా ధనం ఆదా అవుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా రేషన్ డీలర్లు పని చేయాలని సూచించారు. ఆదివారం ఉదయం పిఠాపురం పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్ నూకాలమ్మ గుడి వీధిలో చౌకధరల దుకాణం వద్ద రేషన్ సరకుల పంపిణీని ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ... "రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలో రేషన్ షాపులను పునః ప్రారంభించడం ఆనందంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 29,761 రేషన్ షాపులకుగానూ 24,795 షాపులు ఈ రోజు ఉదయం నుంచి సరుకుల పంపిణీని ప్రారంభించాయి.

ఆదివారాల్లోనూ సరుకుల పంపిణీ

ప్రతి నెలా 1 నుంచి 15 తేదీలోపు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ షాపులు పనిచేస్తాయన్నారు. భవిష్యత్తుల్లో మరిన్ని మార్పులు చేసే అవకాశం ఉందన్నారు.తూకాల్లో వ్యత్యాసం ఉన్నా, సరుకులు లేవని తిప్పి పంపినా డీలర్లపై చర్యలు. డీలర్లు ఈ-పోస్, వేయింగ్ మెషీన్ల పని తీరును ముందుగానే పరిశీలించుకోవాలి. సాంకేతిక సమస్యలు ఎదురైతే ప్రత్యామ్నాయ మార్గాల్లో సరుకుల పంపిణీ చేయాలని,సరుకుల పంపిణీ సమాచార కోసం కొత్తగా ఒక యాప్ ను డిజైన్. ఏ రోజు ఎంత రేషన్ పంపిణీ చేసామనేది,ఎంత మందికి అందించామనేదివిషయాలు ఎప్పటికప్పుడు నమోదయ్యేలా చూసుకోవాలన్నారు. లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించేలా రేషన్ షాపుల్లో భవిష్యత్తులో మరిన్ని మార్పులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే అవకాశం ఉందన్న. లబ్ధిదారులకు ఏదైనా సమస్య తలెత్తితే సులువుగా ఫిర్యాదు చేసేలా షాపు వద్దే క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేస్తున్నారు.క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు.అన్ని పోర్టుల్లో భద్రత కట్టుదిట్టం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేషన్ మాఫియాకు చెక్. ఎక్కడికక్కడ మాఫియా కోరలు పీకేశారు. కాకినాడ, విశాఖ పోర్టుల నుంచి ఇతర రాష్ట్రాలకు బియ్యం ఎగుమతి కాకుండా పటిష్టభద్రత ఏర్పాటు చేశారూ. రైస్ స్మగ్లింగ్ చేసిన వారిపై పీడీ యాక్ట్. కాకినాడ పోర్టు దగ్గర ఏర్పాటు చేసినట్లే... నెల్లూరు జిల్లా తడ వద్ద, కృష్ణపట్నం పోర్టు వద్ద భద్రతను కట్టుదిట్టం. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం ఎక్కడా పక్కదారిపట్టకుండా చర్యలు తీసుకుంటున్నారన్నారు.

సచివాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - దగదర్తి : తేజ ట్రస్ట్ ఫర్ దేవసేవ ఆధ్వర్యంలో దగదర్తి మండలంలోని ఉలవపాళ్ళ సచివాలయం వద్ద సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ నాయకులు, ప్రజలు, సచివాలయ సిబ్బంది సూచనలతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు బత్తల వెంకట తేజ మాట్లాడుతూ గ్రామ సచివాలయానికి వస్తున్న ప్రజల దాహం తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మొదటి రోజు మజ్జిగతో ప్రారంభించి, రెండవ రోజు నుండి వేసవి ముగిసే వరకు ప్రతిరోజూ తాగునీరు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నారాయణమ్మ, తేజ ట్రస్ట్ వాలంటీర్లు కాకు శివ, షేక్ అఫ్రూ, బండి నాని రెడ్డి, మామిడాల మనుదీప్, ఎర్రం శెట్టి మధన్, బత్తల శ్రీను, గ్రామ టీడీపీ ఇన్‌చార్జ్ పొలిశెట్టి శ్రీనివాసులు, సచివాలయం సిబ్బందిపాల్గొన్నారు.

చిన్న పిల్లల్ని కోవిడ్ కు దూరంగా ఉంచుదాం- డాక్టర్ ఉదయ కీర్తి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: దేశంలో కోవిడ్ మహమ్మారి మరోసారి విస్తరిస్తున్న నేపద్యంలో చిన్న పిల్లలపై ఈ వైరస్ యొక్క ప్రభావం గురించి తల్లిదండ్రులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారని, ప్రత్యేకించి పిల్లల విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే కోవిడ్ మహమ్మారి నుండి వారిని దూరంగా ఉంచుకునే అవకాశం ఉందని నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఉదయ కీర్తి సూచించారు. కోవిడ్ మళ్లీ మళ్లీ విజృంభిస్తున్న తరుణంలో పిల్లలకు కోవిడ్ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్స గురించి వివరించారు. సాధారణంగా పెద్దలతో పోలిస్తే చిన్న పిల్లల్లో కోవిడ్ వైరస్ తేలికపాటి లక్షణాలతో కనిపిస్తుందని, జ్వరం, దగ్గు జలుబు, ఒంటి నొప్పులు వంటి సాధారణ లక్షణాలు మాత్రమే ఉంటాని తెలియజేశారు. కొంత మంది పిల్లల్లో రుచి లేదా వాసన కోల్పోవడం కూడా గమనించవచ్చునని పేర్కొన్నారు. కొందరు పిల్లల్లో కోవిడ్ వైరస్ వ్యాప్తి అధికంగా ఉండే అవకాశం ఉందని, ముఖ్యంగా ఊపిరితిత్తుల సమస్యలు, గుండె జబ్బులు, స్థూలకాయం వట్టి సమస్యలు ఎదుర్కొనే వారికి వైరస్ వ్యాప్తి అధికంగా కనిపిస్తుందన్నారు.తరచుగా జ్వరం రావడం, దగ్గు, జలుబు, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, అలసట, వాంతులు, విరేచనాలు, రుచి - వాసన కోల్పోవడం, చర్మంపై దద్దుర్లు, కళ్ల కలక వంటి లక్షణాలు ఉన్న పిల్లలను వారి తల్లిదండ్రులు వెంటనే చిన్న పిల్లల వైద్యుల వద్దకు తీసుకెళ్లి కోవిడ్ప రీక్షలను నిర్వహించుకోవాలన్నారు. ఈ లక్షణాలే కాకుండా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడటం, గుండె నొప్పి, ఛాతిలో బిగుతుగా ఉండటం, మనిషి ఆందోళనగా ఉండటం, తీవ్రమైన కడుపునొప్పి,

ముఖం, పెదవులు నీలి రంగులోకి మారడం లాంటి లక్షణాలు పిల్లల్లో కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించాల న్నారు. పిల్లలకు కోవిడ్ నిర్ధారణ అయితే ఇంట్లోనే విశ్రాంతి తీసుకోవాలని, దగినంత ద్రవ ఆహారం తీసుకుంటూ పారా సెటమాల్ లేదా ఐబుప్రోఫెన్ వంటి మందులు వాడితే సరిపోతుందని, పరిస్థితి తీవ్రంగా ఉంటే ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకోవాలని డాక్టర్ ఉదయ కీర్తి సూచించారు.అర్హత గల పిల్లలకు కోవిడ్ టీకాలు వేయించాలని, టీకా వ్యాధి తీవ్రతను తగ్గించడంలో సహాయపడుతుందని వెల్లడిం చారు. బహిరంగ ప్రదేశాల్లో పిల్లలు తప్పనిసరిగా మాస్క్ ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని, తరచుగా పిల్లలు చేతులు శుభ్రం చేసుకుంటూ శానిటైజర్ వాడేలా చూసుకోవాలని వైద్యులు తల్లిదండ్రులకు సూచించారు. జ్వరం, దగ్గు ఉన్న వారికి దూరంగా ఉండాలని, ఇంట్లోకి గాలి బాగా వచ్చే విధంగా తలుపులు తెరిచి ఉంచాలన్నారు. సరైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పిల్లలను కోవిడ్ వైరస్ నుండి సురక్షితంగా రక్షించుకోవచ్చునని, ఏ చిన్న అనుమానం వచ్చినా 24 గంటలూ అందుబాటులో ఉండే మెడికవర్ హాస్పిటల్ ను సంప్రదించవచ్చునని డాక్టర్ ఉదయకీర్తి పిలుపునిచ్చారు.

జలదంకి చరిత్రలో తాసిల్దార్ సీతా మహాలక్ష్మికి సువర్ణాధ్యాయం

విశాలాంధ్ర-జలదంకి : జలదంకి తాసిల్దారుగా పనిచేసి బదిలీపై వెళ్లిన ఎస్ సీతామహాలక్ష్మి జలదంకి చరిత్రలో సువర్ణాక్షరాలతో తమ పేరు పొందుపరచుకున్నారు.ఎందరో తాసిల్దారులు జలదంకి మండలంలో పనిచేశారు. వారి వృత్తిలో వారు తమకంటూ ఒక గుర్తింపును తెచ్చుకున్న వారే. ఇక్కడ నుంచి పనిచేసి వెళ్లిన తాసిల్దారులు ఆర్డీవోలుగా, సబ్ కలెక్టర్లుగా వెళ్ళిన వారూ ఉన్నారు. అయితే వీరందరికీ లేని గుర్తింపు తాసిల్దార్ సీతామహాలక్ష్మికి ఆమె చేసిన సేవలు మంచి పేరు తెచ్చిపెట్టాయి. ఉద్యోగ బాధ్యతలే కాకుండా సేవా దృక్పథంతో ఆమెకు ఆమే సాటి. జలదంకి సచివాలయాల సమీపంలో ఎన్నో శతాబ్దాల క్రితం వెలసి ఉన్న శ్రీ శ్రీ మాతా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం జీర్ణావస్థకు చేరి భక్తులకు పూజాది కాలు నిర్వహించుకునేందుకు ఇబ్బందికరంగా ఉండేది.పరిస్థితి గమనించిన తాసిల్దార్ మనసులో తన వంతు సేవ చేయాలని ఆశయం నెలకొంది. ఈ విషయంపై దృష్టి సారించి అప్పటి ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి దంపతుల ఆశీస్సులతో దేవాలయ నిర్మాణనికి శ్రీకారం చుట్టారు. ఏదైనా మంచి పని చేస్తుంటే ఆటంకాలు ఎదురవటం సహజమే. తాసిల్దార్ కు కూడా ఎన్నో ఇబ్బందులు, ఒత్తిడులు ఎదురయ్యాయి. అయినా ఆమె మొక్కవోని ధైర్యంతో పరమేశ్వరి అమ్మను స్మరిస్తూ, అమ్మవారి ఆశీస్సులతో గుడి నిర్మాణాన్ని పలువురి సహకారంతో పూర్తి చేశారు. శిలా ప్రతిష్ట,గోపురము ప్రతిష్ట కార్యక్రమాలలో జిల్లా ఉన్నతాధికారులు, డివిజనల్ అధికారుల సైతం పాల్గొని తహసీల్దార్ సేవలను అభినందించారు. తాసిల్దార్ గుడి నిర్మాణం పూర్తి చేసి జలదంకి చరిత్రలో ఆమె చేసిన సేవలు సువర్ణాధ్యాయంగా లిఖించుకుకున్నారు. భక్తి భావము కలిగిన ఆమె ఇప్పటికీ ప్రతి సంవత్సరం జలదంకి శివాలయంలో జరిగే అయ్యప్ప మాల ధారణ స్వాములు పూజా కార్యక్రమానికి, అయ్యప్ప స్వాములకు తన సేవగా అన్న ప్రసాద వితరణ చేస్తున్నారు. జలదంకి మండలం నుంచి బదిలీపై వెళ్లినా,శ్రీ శ్రీ శ్రీ మాతా పరమేశ్వరి అమ్మవారి గుడికి ఆమె తన వంతు సేవలు ఇప్పటికీ చేస్తున్నారు.

మౌనిక స్టూడియోలో నూతన మినీ ప్రింటింగ్ మిషన్ ప్రారంభించిన -ఎంఎల్ఏ ఇంటూరి

విశాలాంధ్ర -కందుకూరు: కందుకూరు పట్టణంలో పామూరు రోడ్డు నందు ఉన్న మౌనిక స్టూడియో, ఫ్లెక్స్ ప్రింటింగ్ 30 వ వార్షికోత్సవంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మౌనిక స్టూడియో పక్కనే ఉన్న శ్రీ కోదండ రామాలయం నందు జరిగిన ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. మౌనిక స్టూడియోలో నూతన మినీ ప్రింటింగ్ మిషన్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. స్టూడియో ఏర్పాటుచేసిన కేకును ఎమ్మెల్యే కట్ చేసి యాజమాన్యానికి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు ప్రజలందరి ఆదరాభిమానాలతో 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఇదేవిధంగా ఖాతాదారులకు మంచి సేవలందిస్తూ, వారి ఆదరాభిమానాలు చూరగొంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. స్టూడియో యజమాని అశోక్ ను వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ధామల్లేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నార్నె రోశయ్య, జనిగర్ల నాగరాజు, ఉన్నం లక్ష్మీనరసింహ, తెలుగుదేశం పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసులు, ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర్, విపిజి సుకుమార్ గుప్తా, చక్కా కేశవ, తెలుగు మహిళలు కల్లూరు శైలజ, మన్నం శైలజ, అల్లం సుమతి, కంసాని మయూరి పాల్గొన్నారు.

చదువుల తల్లికి విపిఆర్ ఫౌండేషన్ చేయూత

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నిరుపేద కుటుంబం రోడ్డు ప్రమాదంలో తండ్రి చనిపోయాడు.చిన్న అంగడి పెట్టుకొని కాపురాన్ని నెట్టుకొస్తున్న తల్లికి కూతురి చదువు భారంగా మారిన పరిస్థితులలో విపిఆర్ ఫౌండేషన్ ఆపన్న హస్తం అందించి50 వేల ఆర్థిక సహాయం అందించింది. నెల్లూరు నగర శివార్లలోని కనుపర్తిపాడు సమీపంలోని ఇందిరమ్మ కాలానికి చెందిన పి గాయత్రి విపిఆర్ విద్యా సంస్థలో 10 వ తరగతిలో 587 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకుంది. తండ్రి కృష్ణారావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పై చదువులు చదివించాలన్నా వేలకు వేలు ఫీజులు చెల్లించే ఆర్థిక స్తొమత తల్లి ఝాన్సీకి లేదు.10 వ తరగతి వరకు ఉచిత విద్య అందించిన విపిఆర్ ఫౌండేషన్ ద్వారానే ఇంటర్మీడియట్ చదువుకు ఆర్థిక సహాయం ఆశించి తన కుమార్తెను చదివించలేని తన దయనీయ పరిస్థితిని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని కలిసి చెప్పుకుంది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హరనాథ్ పురం నారాయణ కళాశాలలోఇంటర్మీడియట్ చదువు కుంటానన్న విద్యార్థిని గాయత్రికి ఫీజు ఖర్చులకు గాను విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 50 వేల చెక్కు అందించారు.

వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలకు టిటిడి చైర్మన్‌కు ఆహ్వానం

విశాలాంధ్ర-ఉదయగిరి : తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్ నాయుడును స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్, శ్రీ వెంగమాంబ ఆలయ ధర్మకర్త పచ్చవ వెంకటేశ్వర్లు నాయుడు, సోమవారం హైదరాబాదులోని క్యాంప్ కార్యాలయంలో కలిసి ఈనెల 15 నుంచి జరగనున్న శ్రీ వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఆహ్వానం మేరకు ఈనెల 18వ తేదీన అమ్మవారిని దర్శించుకుంటానని ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్ నాయుడు తెలిపారు. అదే విధంగా శ్రీ వెంగమాంబ ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. అమ్మవారి ఆలయానికి అన్ని విధాల సహకరిస్తానని బి.ఆర్ నాయుడు తెలిపారు. టిటిడి చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లంపాటి గురవయ్య నాయుడు, బాబురావు తదితరులు ఉన్నారు.

వెన్నుపోటు దినంగా 4న జరగబోయే ర్యాలీని విజయవంతం చేయాలి-పాపకన్ను

విశాలాంధ్ర-రాపూరు: కూటమి ప్రభు త్వం ఏడాది పాలనను పూర్తి చేసు కుంటున్న సందర్భంగా ప్రజలకు ఇ చ్చిన హామీలను అమలు చేయకుం డా వారిని మోసం చేయడాన్ని నిరసిస్తూ ఈ నెల 4వ తేది రాపూరులో నిర్వహిస్తున్న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైఎస్సార్సీపి జిల్లా ప్రధాన కార్య దర్శి పాపకన్ను మధుసూదన్ రెడ్డి కోరారు.రాపూరు పట్టణంలోనిపిచ్చి రెడ్డి కళ్యాణ మండపంలో వెన్నుపోటు దినం పోష్టర్లను వైఎస్సార్ సీపీ నాయకులు పట్టాభి రామిరెడ్డి, దందొలు నారయాణ రెడ్డి,బొడ్డు మధుసూదన్ రెడ్డి,డాక్టర్ ఖాదర్ బాషా,వంకి వోలు కోటీశ్వరరెడ్డి, పిచ్చిరెడ్డి, ఏటూరు మొరళీ మో హన్ రెడ్డి, ఏపూరు రమణా రెడ్డి, గౌస్ పీర్, గణేష్ రెడ్డి, దమ్మాయి రమణయ్య, వరబాబు, నాయకులతో కలసి పాపకన్ను మధుసూధన్ రెడ్డి ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చి పిలుపు మేరకు ఎన్నికల హామీలను అమలు చేయని కూటమి ప్రభుత్వాన్ని నిలదీసేందుకు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాపూరులోని సిద్దలయ్య గుడి సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నిరంతరం ప్రజా సేవలోనే : కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

విధ్వంసం నుండి అభివృద్ధి వైపుకు పయనిస్తున్నాము

కూటమి ప్రభుత్వం లో సంవత్సర కాలంలోనే ఎంతో అభివృద్ధి సాధించాము

జూన్ 3న సంవత్సర కాల పురోగతి పై ప్రెజెంటేషన్

విశాలాంధ్ర-కావలి : కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి, ప్రజల కష్టాలను తొలగించడానికి నిరంతరం ప్రజా సేవలోనే ఉన్నానని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కావలి ఎమ్మెల్యే గా భారీ మెజారిటీతో ప్రజలు గెలిపించి జూన్ 4వ తేదీకి ఏడాది పూర్తవుతుందని తెలిపారు. గతంలోని విధ్వంసాల నుండి అభివృద్ధి వైపుకు పయనిస్తున్నామని, ఈ సంవత్సర కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం లో సంవత్సర కాలంలోనే ఎంతో అభివృద్ధి సాధించామని తెలిపారు. ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల పై, అలాగే గత ఐదు సంవత్సరాల కాలంలో కావలి మున్సిపాలిటీకి జరిగినటువంటి విధ్వంసం మీద జూన్ 3వ తేదీ మంగళవారం ఉదయం 10.30 గంటలకు దొడ్ల మనోహర్ రెడ్డి కళ్యాణ మండపం నందు ప్రెసెంటేషన్ ఇస్తున్నామని తెలిపారు. పుర ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, స్వచ్చంద సంస్థలు, ప్రజా సంఘాలు, మీడియా వారిని ఆహ్వానిస్తున్నామని తెలిపారు. వాస్తవాలను ప్రజలందరికీ తెలియజేయాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధి అంటే జవాబుదారితనం అని, మీరు వేసిన ఓటుకి ఫలితంగా ఈ ప్రాంత అభివృద్ధికి నేను కృషి చేయాలని, అందుకే గతంలో ఏం జరిగింది? ఇప్పుడు ఏం జరుగుతుంది? అనేది ప్రజల ముంగిట పెట్టాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నియోజకవర్గం మనదని, ఈ నియోజకవర్గాన్ని బాగు చేసుకోవాల్సిన బాధ్యత కూడా మనదే కాబట్టి, అందరూ తప్పక హాజరు కావాలని కోరారు. సుహృద్భావ వాతావరణంలో మనందరం మన భవిష్యత్తుకు ప్రణాళికలు నిర్ణయించుకుందామని అన్నారు.

జన్మనిచ్చిన తల్లిదండ్రులను మరవవద్దు :ఎంపీడీవో శ్రీదేవి

విశాలాంధ్ర-కావలి: సమాజంలో జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎన్నటికీ మరువ వద్దు అని కావలి ఎంపీడీవో శ్రీదేవి పేర్కొన్నారు కావలి లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి సహకారంతో ముద్రించిన కరపత్రాలను జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎన్నటికీ మరువ వద్దు. అనే కరపత్రాలను కావలి ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం శ్రీదేవి కరపత్రాలు ఆవిష్కరించినారు ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రేమ అమృతం కన్నా తీయనిది అక్షయపాత్ర లా తరగనిధి అని అన్నారు తల్లి యొక్క గౌరవం భూమి కంటే మహత్తరమైనది పీత ఆకాశము కంటే గొప్పవాడని పేర్కొన్నారు మీకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను వృద్ధులను ప్రేమతో గౌరవంతో వారి సంక్షేమం కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరినారు లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి మాట్లాడుతూ నీకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల కళ్ళలో ఎన్నటికీ అశ్రువులు నింపకు నీ సంతాన ధర్మాన్ని ఎన్నటికీ మరువద్దని తెలిపినారు ముఖ్యంగా కన్నతల్లిని ఉన్న

ఊరును దారుణంగా నిర్లక్ష్యం చేయడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు తల్లిదండ్రులను వృద్ధులను వృద్ధాశ్రమాలకు పంపకుండా వారిని గౌరవించే సంస్కృతిని పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని తెలిపినారు తల్లిదండ్రుల ఆలోచనలను వారి విజ్ఞానాన్ని చిన్నారులు విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతమైన కుటుంబ వ్యవస్థను తీర్చిదిద్దాలని కోరినారు నిర్లక్ష్యానికి గురైన తల్లిదండ్రులు వృద్ధులు లోక ఆదాలతో సేవలను వినియోగించుకొని జీవించాలని కోరినారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ జూనియర్ అసిస్టెంట్ హంస వేణి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగంవలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలి- ఇన్‌చార్జి కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే అనర్థాలపై ముమ్మరంగా అవగాహన కల్పించాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ కె కార్తీక్ అధికారులకు సూచించారు. ఈనెల 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కనప్రాంగణంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలపై కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో అర్జీదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయి అధికారులందరూ తమ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతినెలా నిర్వహించే జిల్లా పరిశ్రమల ఎగుమతులు ప్రోత్సాహక కమిటీ సమావేశంలో ప్లాస్టిక్ నిర్మూలనను ఒక అజెండాగా చేర్చి ఎప్పటికప్పుడు ప్లాస్టిక్ నివారణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలందరూ కూడా పర్యావరణ పరిరక్షణకు, భవిష్యత్ తరాల ప్రయోజనాల కోసం సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను అరికట్టేందుకు తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఈఈ అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈసారి ప్లాస్టిక్‌ను అరికట్టాలనే థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మనం ఒకసారి వాడిపడేసే డిస్పోజబుల్ గ్లాసులు, పాలిథిన్ కవర్లు, ప్లాస్టిక్ స్పూన్లు మొదలైన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ భూమిలో కరిగిపోకుండా తిరిగి మన ఆహారంలో చేరి అనేక ప్రమాదకర వ్యాధులకు కారణమవుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలు, ప్లాస్టిక్‌కు ప్రత్నామ్నాయంగా వినియోగించే వస్తువులపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 4న అన్ని మున్సిపాలిటీ కేంద్రాల్లో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలనపై సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 5న నెల్లూరునగరంలో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛందసంస్థలతోకలిసి గ్రీన్ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. అనంతరం క్లాత్ బ్యాగులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వోఉదయభాస్కర్‌రావు, డిఆర్‌డిఎ, డ్వామా, ఎపిఎంఐపి పీడీలు నాగరాజకుమారి,గంగాభవాని, శ్రీనివాసులు పాల్గొన్నారు.

విట్స్‌లో బాస్కెట్ బాల్ కోచింగ్ ముగింపు వేడుకలు

విశాలాంధ్ర-కావలి :నెల్లూరు జిల్లా క్రీడా ప్రాధికారసంస్థ ఆధ్వర్యంలో విట్స్ కళా శాల యాజమాన్యం సహకారంతో మే నెల 1 వ తేదీ నుండి 31 తేదీ వరకు వేసవి బాస్కెట్ బాల్ శిక్షణా కార్యక్రమం ముగిసింది. ఆదివారం రాత్రి శిక్షణ ముగింపు వేడుకలు కళాశాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శిక్షణ కోచ్ జోసెఫ్ సుకుమార్ మాట్లాడుతూ, ఈ శిక్షణకు 70మంది(బాల, బాలికలు) క్రీడాకారులు ఉత్సాహం గా రెండుపూటలా హాజరై శిక్షణ పొందారని తెలిపారు. నైపుణ్యాలు నేర్చుకున్నారని తెలిపారు. వారికీ పౌష్టికాహారం ఉచితంగా అందజేశామని చెప్పారు. వారికీ పోటీలు నిర్వహించామని, విజేతలకు బహుమతులు అందజేశామన్నారు. ఈ శిక్షణ జరుపుకోవడానికి అనుమతి మంజూరు చేసిన కళాశాల చైర్మన్ దొడ్ల విద్యాధర్ కుమార్ రెడ్డి, అకాడమిక్ ఇంచార్జి లిఖిత్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఇంచార్జి రామకృష్ణ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణ వ్యాయామ ఉపాధ్యాయులు పి. భాస్కర్‌రావు, ఎన్ వి ఎస్. జగన్నాథంల పర్యవేక్షణలో జరిగిందని జోసెఫ్ సుకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 70 మంది క్రీడాకారులు, వారి తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

రేషన్ షాపుకోసం సర్పంచ్ చంద్రమోహన్ వినతి

విశాలాంధ్ర-రాపూరు: మండలంలోని తూమాయ గ్రామంలో ఆర్‌ఆర్ సెంటర్ లో రేషన్ షాప్ కలదు. ప్రధాన గ్రామానికి 1.5 కిలో మీటరు దూరం ఉంది. తూమాయ గ్రామానికి అంతర గ్రామంగా రేగడపల్లి అరుంధతీయ వాడ ఉంది. వీరికి ఆర్‌ఆర్ సెంటర్ రేషన్ షాప్ సుమారు 4కిలోమీటర్లు ఉంది. అక్కడి నుంచి రేషన్ షాప్‌కు వెళ్లి బియ్యం, చక్కెర తీసుకురావాలంటే గ్రామస్థులు, సంగం అరుంధతీయ వాడ ప్రజలు చాలా యిబ్బంది పడుతున్నారు. తాహిసిల్దార్ దయవుంచి ప్రధాన 8రోజులు ఆర్‌ఆర్ సెంటర్ లో 7రోజులు లేక 15 రోజులు ప్రతి రోజు ఉదయం ఒక దగ్గర సాయంత్రం వేళల్లో మరొక దగ్గర రేషన్ యిచ్చే విదంగా చేసి గ్రామస్థులు రేషన్ యిబ్బందిని తీర్చగలరని తుమాయి సర్పంచ్ పైడిపూల చంద్రమోహన్ వినతి పత్రం అందజేశారు.

నలదలపూరులో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్"

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :మండలంలోని నలదల పూరు గ్రామంలో కెవికె సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డా. జి. ప్రసాద్ బాబు, వ్యవసాయ అధికారి హేమంత్ భరత్ కుమార్ అధ్యక్షతన వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా మండల వ్యవసాయ అధికారి హేమంత్ భరత్ కుమార్ మాట్లాడుతూ నేల సారవంతత పెంచుకోవడానికి ప్రతి రైతు జనుము, జీలుగ, పిల్లిపెసర, అలసంద వంటి పచ్చి రొట్ట పైర్ల విత్తనాలు ఎకరాకు 10 నుండి 15 కిలోలు చల్లుకొని పూత దశలో భూమిలో కలియదున్నుకొని 50 కిలోల ఎస్ఎస్‌పి ఎరువును వేసుకోవాలని తెలిపారు.వలేటివారిపాలెం మండలానికి 160 క్వింటాళ్ళ జనము, 150 క్వింటాళ్ళ పిల్లిపెసర పచ్చిరొట్ట విత్తనాలను ప్రభుత్వం ఇవ్వనున్నారని, రైతు సేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. డా.జి.ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఈ గ్రామాలలో ప్రధానంగా పొగాకు, శనగ పంటలు పండిస్తున్నారని వాటిలో ఉత్తమ యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కోళ్ళ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డా.కణ్ణన్, రైతులు, రైతు మహిళలు, యువత, ఔత్సాహికులు పాల్గొన్నారు.

రూ. 5 లక్షల ప్రమాద భీమా ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర -కావలి:ముసునూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఉప్పు గోపాల్ ఇటీవల ప్రమాదంలో మరణించాడు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సూచనలతో తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ప్రమాద భీమా రూ. 5 లక్షలను గోపాల్ సతీమణి రమాదేవి కి పంపడం జరిగింది. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి వచ్చిన లేఖలను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉండటం వలన గోపాల్ కుటుంబానికి ప్రమాద భీమా రూ. 5 లక్షలు రావడం జరిగిందని, ఆ కుటుంబం ఆత్మ స్థైర్యంతో నిలబడేందుకు ఈ మొత్తం ఉపయోగపడుతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఎప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు.

చిరునవ్వు శక్తిని ప్రత్యేకంగా తెలియచెప్పే మెరిసే కథనం హ్యాపీడెంట్ విడుదల

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : భారతదేశం అత్యధికంగా మెచ్చిన పెర్ఫెట్టీ వాన్ మెల్ ఇండియా కుటుంబానికి చెందిన చ్యూయింగ్ గమ్ లలో ఒకటైన హ్యాపీడెంట్ విడుదల చేసింది ఒక సరికొత్త యాడ్ ఫిల్మ్. చాలా నాటకీయమైనదే అయినా, ప్రయోజనాత్మకమైన మలుపు ఇందులో ఉంటుంది. ఈ కొత్త క్యాంపెయిన్ "చమ్ కింగ్ గమ్: చమ్కా ముస్కాన్, జగమగ్ జహాన్", - కాంతులు చిమ్మే చిరునవ్వులో మహిమను, కల్పనాశక్తికి స్ఫూర్తినిచ్చే దానిలోని శక్తిని, కళ్ళను ఆకట్టుకునే ఒక గొప్ప కథా ప్రపంచానికి ప్రేక్షకులను ఆకట్టుకునే - ఒక తాజా, సినిమా తరహా లెన్స్ తో బ్రాండ్ తన చారిత్రాత్మకమైన స్టోరీటెల్లింగ్ (కథను చెప్పే) శక్తిని పునరుత్తేజింపజేసుకుంది. మెక్ కాన్ వరల్డ్ గ్రూప్ ఇండియా వారు ఇతివృత్తం కూర్చిన ఈ క్యాంపెయిన్ కు ప్రఖ్యాత క్రియేటివ్ లీడర్ ప్రసూన్ జోషి నేతృత్వం వహించారు. ఆయన ఈ క్యాంపెయిన్ బ్యాక్ గ్రౌండ్ పాటకు పదాలు కూర్చటమే కాక, తన విలక్షణమైన స్వరాన్ని కూడా అందించారు. బాలీఉడ్ లో ప్రఖ్యాతిగాంచిన సంగీతకారుడు, శాంతనూ మొయిత్రా దీనిని స్వరపరిచారు. ప్రామాణికతకు, వినోదానికి మరియు ప్రయోజనానికి విలువనిచ్చే కొత్త తరం వినియోగదారుల మనసుకు నచ్చే విధంగా ఈ క్యాంపెయిన్ ను చాలా జాగ్రత్తగా రూపొందించారు. ఈ ఫిల్మ్ కు కేంద్రబిందువు ఒక కథ. ఆ కథలో పెర్ఫార్మర్ల బృందం ఒకటి ఉంటుంది. వారు -ఎర్రని పెయింట్ మరియు మెరిసే చిరు నవ్వులతో - మనసును హత్తుకునే విజువల్సులో, పరిసర ప్రాంతాలను అనవసరంగా అపరిశుభ్రంగా చేసే దుష్ప్రవర్తనను ఎత్తి చూపుతుంది. నిఖిల్ శర్మ, మేనేజింగ్ డైరెక్టర్, పెర్ఫెట్టీ వాన్ మెల్ ఇండియా, మాట్లాడుతూ "పెర్ఫెట్టీ వాన్ మెల్ ఇండియాలో, సంస్కృతిని మరియు మనోభావాలను ప్రతిబింబించే బ్రాండ్లను నిర్మించటంతో పాటు ప్రభావవంతమైన వ్యాపారాన్ని అందించటం ఎల్లప్పుడూ మా లక్ష్యం. హ్యాపీడెంట్ ఈ విజన్ కు నిలువెత్తు ప్రతిరూపం. 'చమ్ కా ముస్కాన్, జగ్ మగ్ జహాన్' బ్రాండ్ యొక్క మూలస్వభావానికి కట్టుబడి ఉంటూనే, ఆధునిక వినియోగదారులతో అనుబంధాన్ని కలిగి ఉండే మా వ్యూహాత్మక ఉద్దేశ్యానికి ఇది ప్రతిబింబం. మెక్ కాన్ వరల్డ్ గ్రూప్ తో నిలకడైన మా భాగస్వామ్యం, విలక్షణమైన మరియు అర్థవంతమైన సృజనాత్మక అద్భుతనైపుణ్యాన్ని అందించటం కొనసాగిస్తోందని అన్నారు.

అర్హులైన వారందరికీ ఇంటిని వేసిన స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర -ముత్తుకూరు : మండలంలో ఇంటిని వేసిన స్థలాలు లేని ప్రతి ఒక్కరిని గుర్తించి ఇంటి ఎలివేషన్ స్థలంతో పాటు వారికి శాశ్వత గృహ నిర్మాణం పథకం కింద నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి తుంగ ఏడుకొండలు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలన్నిటిని అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు అయి ఏడాది గడుస్తున్న సూపర్ సిక్స్ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం. అలాగే మండలంలో ఏళ్ల తరబడి ఇంటిని వేసిన స్థలాల కొరకు పేదలు ఎదురుచూస్తున్నారన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా ప్రభుత్వం చెప్పిన ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బల్లెం ఆదిశేషయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక అర్జీలకు సత్వర పరిష్కారం : ఇంచార్జి కలెక్టర్ కె.కార్తిక్

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు:సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టర్, ఇతర అధికారులతోకలసి నిర్వహించి పలుసమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వంప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్న దృష్ట్యా, సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా రీఓపెన్ అవుతున్నటువంటి కేసులలో రెవిన్యూ అధికారులు అత్యంత జాగ్రత్తగా పరిష్కారం చూపాలన్నారు.కాగా సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్త%శీ% 402 అర్జీలు అందాయి. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 169 ,పోలీస్ శాఖకు 47 ,మున్సిపల్శాఖకు సంబంధించి38,సర్వేకు 29,పంచాయతీరాజ్ శాఖకు 23 అర్జీలు అందాయి. మైపాడు లో జరిగే యోగాంధ్రనుజయప్రదం చేయాలి:::జూన్ 21 న 11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా ప్రజలందరిని భాగస్వామ్యం చేయాలనే తలంపుతో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మైపాడు బీచ్ లో జరుగు యోగాంధ్ర కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొనాలని కలెక్టర్ కార్తీక్ కోరారు. నెల్లూరు స్వర్ణాల చెరువు వద్ద ఈ మధ్య జరిగిన యోగాంధ్ర కార్యక్రమంను జయప్రదం చేసినట్లుగానే మంగళవారం మైపాడు బీచ్ లో జరిగే కార్యక్రమం సైతం ఘనంగా జరిగేందుకు అందరూ సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఉదయభాస్కర్ , డ్వామా పిడి గంగా భవాని, డి ఆర్ డి ఎ పిడి నాగరాజ కుమారి, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుజాత, హార్టికల్చర్ ఏడి సుబ్బారెడ్డి, విద్యుత్ ఎస్ ఈ విజయన్, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామి కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర-కావలి : అర్హులైన పేదలందరికి ఇంటి స్థలం ఇవ్వాలని సుపర్ సిక్స్ పథకాలు అమలుజేయాలని ప్రభుత్వం చెప్పిన వాగ్ధానం నిలుపుకొవాలని సోమవారం సిపిఐ ఆద్వర్యంలో కావలి తహసీల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిపేస్టోలో గ్రామీణ ప్రాంతంలో మ్డుడు సెంట్లు నగర ప్రాంతంలో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇంటి నిర్మాణానికి ర్శు 4 లక్షలు ఇస్తామని చెప్పటం జరిగిందన్నారు ఇసుక ఇనుము సిమెంట్ ధరలు పెరగటం వలన ఇంటి నిర్మాణానికి ర్శు 5 లక్షలు ఇవ్వాలని క్షుటమి ప్రభుత్వం క్యాబినెట్ లో ఇంటి స్థలాల పంపిణి చేయడానికి అంగీకారం తెలిపిందన్నారు. సంపద సృష్టించి అ సంపద ప్రజలకు పంచుతామని ప్రజలకు చంద్రబాబు నాయుడు వాగ్దానం ఇవ్వటం జరిగింది కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న చెప్పిన వాగ్దానం అమలుచేయకపోవటం దారుణమన్నారు తల్లికి వందనం ప్రతి మహిళకు నెలకు 1500 ప్రతి మహిళలకు ఉచిత బస్సు సర్వీస్ ఇంత వరకు అమలు కాలేదన్నారు రైతు సుఖీభ క్రింద ర్శు 20 వేలు ఇస్తామన్నారు కానీ ఏ ఒక్కటి అమలుకాలేదు అర్హులైన ఇల్లు లేని పేదలందరికి గ్రామీణ ప్రాంతంలో మ్డుడు సెంట్లు నగర ప్రాంతంలో రెండు సెంట్లు ఇంటి స్టలం క్షుటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దనం అమలుజేయాలని సిపిఐ డిమాండ్ ఈ కార్యక్రమనికి సిపిఐ నాయకులు దమ్ము దర్గాబాబు పి నరసింహారావు పి బోసు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత యే శ్రీకృష్ణుని నిజ బోధ

విశాలాంధ్ర-మనుబోలు: త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం మనుబోలు మండలం రాజువోలు పాడు గ్రామంలో మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక పొదలకూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా మనుబోలు మండలం లోని నాయుడు పల్లి, రాజువోలు పాడు, బండేపల్లి, మడమనురు గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం, అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారం నిర్వహించారు. దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని, మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానం ను తెలియజేస్తుంది., ప్రతి మనిషి అహం తో జీవిస్తూ తాను జీవాత్మ నని గ్రహించ లేకున్నాడు.అలాగే అనేక మతాలను సృష్టించుకుని తనది శాశ్వతమైన "దైవమతము" అని అదే నిజ దైవమార్గమని గ్రహించ లేకున్నాడని తెలియజేశారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి- ఇందూ జ్ఞాన వేదిక పొదలకూరు కమిటీ అధ్యక్షుడు సభ్యులు జి.పెంచల నరసయ్య,బి.కిష్టయ్య,పి.మధు,పి.కిషోర్,ఈ.పెంచలయ్య,ఈ.శేషాద్రి, కె కార్తీక్, ఎమ్. పెంచలస్వామి, టి కల్పన, టీ. భాగ్య మ్మ, ఎంసి సుధాకరాచారి,కె. కిష్టయ్య, మురగళ్ల, బి.వెంకటే శ్వర్లు, బి కిరణ్, సి హెచ్ పద్దమ్మ, పీ సునీత, పీ హర్షితలు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్ష ఫలితాలలో నలుగురికి ఉత్తమ జాతీయ ర్యాంకులు

విశాలాంధ్ర-కందుకూరు:సోమవారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్-2025 పరీక్ష ఫలితాలలో జాతీయ స్థాయిలో కందుకూరు బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఐఐటి, మెడికల్ అకాడమీ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ప్రతిభ కనబరిచారు.అత్యుత్తమంగా పి.అశోక్ (1276), షేక్ జబీర్ సుల్తాన్ (2218), ఎ.విష్ణుప్రియ (2274),బి.హర్షిత (5765)లు ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు ఉన్నతమైన విలువలతో కూడిన విద్యను అందించేందుకు ఎల్లపుడూ కృషి చేస్తామని,అలాగే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఐఐటీ కోచింగ్ ఇస్తూ ఐఐటీలో సీట్లు సాధించడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు.ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను, కృషి చేసిన ఉపాధ్యాయ సిబ్బందిని బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు లు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ అబ్బూరి వెంకటేశ్వర్లు, షాహుల్ హమీద్,ఇర్ఫాన్,పొన్నగంటి వెంకటరావు, తదితర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

కాకాణిఆణిముత్యమైతే..ప్రసన్న పగడమా.!

తెలుగురైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరురాధాకృష్ణమనాయుడు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరులో సోమిరెడ్డిచంద్రమోహన్రెడ్డి కార్యాలయంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరురాధాకృష్ణమనాయుడు సోమవారంమీడియాతో మాట్లాడుతూ కాకాణి కుటుంబానికి సానుభూతి తెలిపేందుకు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కుటుంబసభ్యులతో కలిసివారి ఇంటికెళ్లడం సంతోషం ఇద్దరూ వైసీపీ నాయకులే కాబట్టి వెళ్లొచ్చుపరామర్శించుకోవచ్చు గోవర్ధన్ రెడ్డి ఆణిముత్యం లాంటి నాయకుడని ప్రసన్న కీర్తించాడు..కాకాణి ఆణిముత్యమైతే ప్రసన్న పగడమా ప్రసన్నకుమార్ రెడ్డికి కోవూరులో దిక్కులేకుండా పోయింది. ప్రశాంతమ్మ దెబ్బకు ఉన్న నలుగురూ ఆయన్ని వదిలేశారు. కాకాణి మంత్రిగా ఉన్నన్నాళ్లు ఏనాడూఆయనను కోవూరు నియోజకవర్గానికి రానివ్వని ప్రసన్నకు సడెన్గా ప్రేమపెరిగిపోయిందిఇద్దరి మధ్య ఇచ్చిపుచ్చుకున్న అనుబంధాలు ఉన్న మొహమాటంతోనే పరామర్శకు వచ్చినట్టున్నాడు ఇప్పుడు కట్టు కట్టుకుని పాదయాత్రలకు బయలుదేరాడు.మొదటగా కాకాణి ఇంటికి వెళ్లాడు సత్యహరిశ్చంద్రుడి పక్కింట్లో తానుంటే, మరో పక్క ఇంట్లో కాకాణి ఉండేవాడని ప్రసన్న చెబుతున్నట్టున్నాడు కాకాణి గొప్పనాయకుడని కీర్తించిన ప్రసన్నకుమార్ రెడ్డికి సర్వేపల్లిలో ఆయన చేసిన ఘన కార్యాలను కూడా ప్రజలకు వివరిస్తే బాగుండేది బూడిదతో వ్యాపారం చేసి ఎలా సంపాదించాలనే అంశంపై కాకాణి పి.హెచ్.డీ చేసిన అంశం ప్రసన్నకు తెలియదేమో కృష్ణపట్నం పోర్టు వద్ద టోల్ గేటు తెరిచి అక్రమ వసూళ్లకు తెరలేపి ఏకంగా కంటైనర్ టెర్మినల్ ను తరిమేసిన మహానుభావుడుకాకాణి.క్వార్ట్జ అక్రమ మైనింగ్ చేసి కోట్లు సంపాదించడం తెలిసిన దిట్ట.తాటిపర్తి వరదాపురంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి వందల కోట్ల

విలువైన క్వార్ట్జను కొల్లగొట్టిన విషయం విజిలెన్స్ విచారణలో స్పష్టమైం. దిగిరిజనులను బెదిరించడంతో పాటు తప్పుడు పనులు చేసి అడ్డంగా బుక్కయి మా నాయకులపై పడి ఏడిస్తే ఏం లాభం తప్పులు చేయబట్టే కేసుల్లో అడ్డంగా ఇరుక్కుపోయి60 రోజులు పారిపోయాడు.ఎవరు ఆణిముత్యమో, ఎవరు పగడమోప్రజలుచెప్పాలిమీరిద్దరూ చెప్పుకుంటే కాదు.ఇరిగేషన్ పనుల్లో ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన బాగోతాలు కూడా త్వరలోనే బయటపడున్నాయి. ప్రజల సొత్తును దోపిడీ చేసిన వారిని ఎవరిని కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదని వారు హెచ్చరించారు.ప్రసన్నకు రాజకీయ భిక్ష పెట్టిందే సోమిరెడ్డి 1993లో కోవూరు ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థిగా బరిలో నిలవమంటే మేనమామ మీద గౌరవంతో ఎన్టీఆర్ ను ఒప్పించి ఆయన కుమారుడు ప్రసన్నకుమార్ రెడ్డికి టికెట్ ఇప్పించిన ఘనత సోమిరెడ్డిది రాజకీయంగా విలువలు కోల్పోయిన ప్రసన్నకుమార్ రెడ్డి ఇప్పుడు పరామర్శ యాత్రలకు బయలుదేరాడు.